

పింఛన్ నగదు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

'కోటంరెడ్డి' మాట ఘాటెక్కింది..!

◆సిఎం కార్యాలయం నుంచి పిలుపు
◆నేడు ముఖ్యమంత్రితో భేటీ
◆ప్రజా సమస్యలపై ప్రశ్నలు
◆పార్టీ మారుతారనే ప్రచారం

నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధికార పార్టీలో ఉంటూ ప్రజల నుంచి సమస్యలు వచ్చినప్పుడు వారి తరుపున మాట్లాడుతున్నారు. ఇది ఆ పార్టీలోని కొందరు నేతలకు రుచించడంలేదు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పలు సందర్భాలలో ప్రజా సమస్యలపై గళమెత్తారు. ఆయన ప్రభుత్వానికి, పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆ పార్టీలో కొందరు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇటీవల అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వడం లేదని, పింఛన్లు తొలగిస్తున్నారని ఆయన నేరుగా మాట్లాడారు. దీంతో పార్టీలోని కొందరు శ్రీధర్‌రెడ్డి పార్టీ మారుతారనే ప్రచారం చేస్తుండటంతో ఆ పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి సిఎం క్యాంప్ కార్యాలయం నుంచి ఆదివారం పిలుపు వచ్చింది. నేడు సాయంత్రం 5 గంటలకు తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో భేటీ కానున్నారు. ఈ భేటీ తర్వాత ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విద్యార్థి ఉద్యమం నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉంది. ఈ క్రమంలో ఆయన తొలిసారి 2014లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వైసిపి తరపున పోటీ చేసి విజయం సాధించారు. ఎంఎల్ఎగా గెలిచినప్పటి నుంచి ఆయన నిత్యం జనంలో ఉంటూ ప్రజా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. అటు పార్టీతోపాటు, ఆయన వ్యక్తిగత ఇమేజ్‌ను పెంచుకుంటున్నారు. 2019లో రెండో సారి గెలిచిన తర్వాత ప్రతిపక్షాలపై దూకుడుగా వ్యవహరించిన ఆయన ఆ తర్వాత మార్పు తెచ్చుకుని అందరితో సన్నిహితంగా ఉంటున్నారు. ఇప్పటికే రెండు దపాలు 'ఇంటింటికి కోటంరెడ్డి' పేరుతో నియోజ కవర్గంలో కలియ తిరిగారు. తిరిగిన క్రమంలో పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సరిగా అమలు జరగని చోట తన సొంత నిధులతో పనులు చేయడం, పార్టీ కార్యకర్తలు, నేతలకు సాయం చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీవల నెల్లూరు రూరల్ నియోకవర్గంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సొంత ఇమేజ్‌ను పెంచుకున్నారు. ఇదే క్రమంలో కొందరు నేతలు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జగన్మోహన్‌రెడ్డి, పార్టీ ఇమేజ్ కన్నా కోటంరెడ్డి వ్యక్తిగత ఇమేజ్ పెంచుకుంటున్నారంటూ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ సాయం అందిస్తున్నారు. ఇదే క్రమంలో ప్రజా సమస్యలపై గట్టిగా మాట్లాడుతున్నారు. ఇది ఆ పార్టీ నేతలకు మింగుడు పడటం లేదు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఇంటింటికి వైసిపి కార్యక్రమాన్ని చేపట్టి నియోజకవర్గంలో పర్యటించారు. అయితే కొన్ని సమయాల్లో పార్టీ సిఎంకు ఇచ్చిన నివేదికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వెనుకబడి ఉన్నట్లు నివేదించారు.

ఇటీవల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగడం లేదంటూ ఆయన నేరుగా మాట్లాడారు. ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కొద్దిపాటి నిధులు ఇవ్వడానికి కూడా అధికారులు ముందుకు రావడం లేదని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు అగిపోతున్నా యంటూ గళమెత్తారు. ఇది ఇలా ఉంటే గత నెల 22వ తేదీన జిల్లా వ్యాప్తంగా భారీగా పింఛన్‌దారులకు నోటీసులు జారీ చేశారు. ఈ సమయంలో కూడా కోటంరెడ్డి గట్టిగా స్పందించారు. పేదలకు ఇచ్చే పింఛన్లు తొలగించడం ఏమిటని, ఇది సరైన పద్ధతి కాదంటూ మాట్లాడారు. ఈ క్రమంలో కొందరు పార్టీలోని వ్యక్తులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, ఆయన పార్టీ మారే అవకాశమున్నట్లు ప్రచారం నిర్వహిస్తున్నారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నాను తప్ప పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని, ఆయన పార్టీ పెద్దలకు చెప్పినట్లు తెలిసింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎదో జరుగుతుందనే ప్రచారం విస్తృతంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో వైసిపి అధిష్టానం దిద్దుబాటు కార్యక్రమానికి సిద్ధమైనట్లు

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంఎల్ఎ

సమాచారం. అసలు ఏం జరిగింది.. సమస్యలు ఏమిటి.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి ఏమిటి అనే అంశాలపై నేరుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీధర్‌రెడ్డితో మాట్లాడతారని సమాచారం. అందులో భాగంగానే సిఎం శ్రీధర్‌రెడ్డిని పిలిచినట్లు తెలుస్తోంది.

నేడు సిఎంతో కోటంరెడ్డి భేటీ

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నేడు భేటీ కానున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు సిఎం క్యాంప్ కార్యాలయంలో సిఎంను కలవాలని, ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఆదివారం పిలుపు అందింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి, కోటంరెడ్డి భేటీ ఏయే అంశాలపై జరు గుతుందనే ఆసక్తి జిల్లాలోని వైసిపి నేతల్లో నెలకొంది.

పేదల సంక్షేమమే ముఖ్యం

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -వెంకటాచలం

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ మొదటి లక్ష్యమని, అందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరితపిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎర్ర గుంటలోని కమ్యూనిటీ హాల్లో ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన సామాజిక పింఛన్లు అందజేసే కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ గతంలో సామాజిక పింఛన్ మంజూరు కావాలంటే ఆయా గ్రామాల్లో అప్పటికే పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తులు మరణించినప్పుడు మాత్రమే మంజూరు చేసే దౌర్భాగ్యపు పరిస్థితులు ఉండేవన్నారు. ప్రస్తుతం పెన్షన్ మంజూరుకు నిర్దేశించిన అర్హతలు ఉంటే దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లో అన్నింటిని పరిశీలించి మంజూరు చేస్తున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తున్నామన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేశారు. డిఆర్‌డిఎ పీడీ సాంబశివరెడ్డి ఎంపీడీవో సుస్మిత, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకుల కోడూరు కలపలత, ఎంపిపి మంద కవిత, ఉపయం పీపీ కోదండ రామిరెడ్డి, టిసి మందల వెంకట శేషయ్య, కసుమూరు కనపూరు సర్పంచులు నాటకం శ్రీనివాసులు, కడివేటి శివ పాల్గొన్నారు.

విశిష్ట వ్యక్తులకు సన్మానం

ప్రజాశక్తి -నెల్లూరు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇద్దరు విశిష్ట వ్యక్తులకు సరస్వతి సమాజం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సమాజ సేవకులు, వి ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు కొండ వెంకటస్వామి రెడ్డి, రాష్ట్రస్థాయి ఈత పోటీలలో స్వర్ణ, రజత పతకాలను సాధించడమే కాకుండా సరస్వతి సమాజ అధ్యక్షులుగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మోపూరు పెంచలయ్యలను నగర ప్రముఖులుచ సంఘ సేవకులు ఘనంగా సన్మానించారు. కె ఎస్ ఆర్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు తిక్క వరపు సుకుమార్ రెడ్డి, సంఘమిత్ర విద్యాసంస్థల అధినేత కె రవీందర్ రెడ్డి, సరస్వతి సమాజం కార్యదర్శి టి రమణయ్య, రామ చంద్రప్రసాద్, ఎ శ్రీధర్ బాబు, గోవిందరాజు సుభద్రా దేవి, ములుగు లక్ష్మిమైథిలి, గంగిశెట్టి శివకుమార్, బొగ్గవరపు రాధాకష్ణ, సరస్వతి సమాజం ప్రతినిధులు బండ్ల రమణయ్య, కూరపాటి వెంకయ్య, ఎడవల్లి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట వ్యక్తులను సన్మానిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

నడిచి వెళ్తున్న వ్యక్తిని స్పీడుగా వెళ్తున్న పాలవ్యాన్ (ఆటో) ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పోలినేనిపాలెం సమీపంలో 167బి జాతీయ రహదారిపై ఆదివారం జరిగింది. వలేటివారిపాలెం మండలం పోలినేనిపాలెం గ్రామానికి చెందిన అత్తింటి మాలకొండయ్య (71) పొలం పనులు చూసుకొని రోడ్డు పక్కన నడిచి వెళ్తున్నాడు. అదే సమయంలో కందుకూరు వైపు నుంచి ఎపి39యుఎ 7984 నెంబరు గల పాలవ్యాన్ వలేటివారిపాలెం వైపు నకు వెళ్తోంది. ఈ క్రమంలో ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో పాలవ్యాన్ డ్రైవర్ అతివేగంగా వెళ్తూ మాలకొండయ్యను బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలినేనిపాలెం గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సుదర్శన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. పాలవ్యాన్ లింగసముద్రం మండలం, రాళ్లపాడు గ్రామానికి చెందిన వ్యక్తిదిగా తెలిసింది.

బిందెలు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : పాల వినియోగదారులకు మెరుగైన ధరలు చెల్లిస్తూ సంగం డెయిరీ ముందు వరుసలో నిలుస్తుందని ఏజెంట్ కొల్లూరి మహేంద్ర తెలిపారు. మండలంలోని నేకునాంపురం, నూకవరం గ్రామాల్లో సంగం డెయిరీ తరపున పాలు ఆయన సేకరిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా తమ వద్ద పాలు పోస్తున్న వినియోగదారులకు ఆదివారం బిందెలు పంపిణీ చేశారు. వినియోగదారులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. నడిపినేని వెంకమ్మ, దాచర్ల రాజ్యం, మల్లెబోయిన కొండయ్య, గుర్రం ఆదిలక్ష్మమ్మ, డెయిరీ సూపర్‌వైజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిందెలు అందజేస్తున్న దృశ్యం

మైనారిటీల ఉపకార వేతనాలు కొనసాగించాల్సిందే..!

'ఆవాజ్' జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ - 'నేడు నగరంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి -నెల్లూరు

మైనార్టీ విద్యార్థుకు ఇచ్చే స్కాలర్‌షిప్పులను యథాతథంగా కొనసాగించాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత కొద్ది రోజుల కిందట కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి స్మృతి ఇరానీ రాబోయే రోజుల్లో మైనారిటీలకు ఇచ్చే జాతీయ ఉపకార వేతనాలు, మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌లు ఉండవని ప్రకటించారన్నారు. ఆమె ప్రకటన తరువాత 2022-23 సంబం ధించి 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పులు నామ మాత్రమేనన్నారు. మిగతా తరగతుల వారికి 2023-24 నుంచి పూర్తిగా రద్దు చేసినా ఆశ్చర్యం లేదన్నారు. అదే జరిగితే దేశంలోని పేద ముస్లిం విద్యార్థులు పూర్తిగా విద్యకు దూరమ వుతారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లిం విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలను ఎత్తివేసేందుకు కుట్రలు పన్నుతుందని తెలిపారు. ఎంతో మంది పేద మైనారిటీ విద్యార్థులు స్కాలర్ షిప్పుల ద్వారానే విద్యనభ్యసిస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. మైనారిటీలుగా ఉన్న ముస్లిములు, బౌద్ధులు, క్రిస్టియన్లు, జైనులు, పార్శీలు, సిక్కులు ఎంఫిల్, పి. హెచ్‌డి కొనసాగించడానికి ఐదేళ్ల పాటు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో 2009లో యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందన్నారు. ఇది పూర్తిగా మైనారిటీలను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రలో భాగమేనన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ద్వారా జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కోసం యువ పండితులను ఎంపిక చేయటానికి ప్రతి ఏటా నిర్వహిస్తున్న పరీక్షకు లక్షలా దిమంది హాజరైనా ప్రతి ఏడాది 25 వేల మంది మాత్రమే ఫెలోషిప్ పొందు తున్నారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. మైనారిటీలకు చెందినవారికి ఉపయోగపడే మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ఋ మోడీ సర్కార్ నిలిపివేసి వారిని ఉద్దేశపూర్వకంగానే వారిని వెనక్కినె ెడుతుం దన్నారు. దేశంలోని ముస్లిములు, ఇతర వర్గాల మధ్య విద్యాపరమైన అంతరాన్ని పరిష్కరించడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు చేసిన తర్వాతనే 2009లో మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను ప్రారంభించారన్నారు. ప్రస్తుతం ఈ ఫెలోషిప్‌ను రద్దుచేసి మైనారిటీల విద్యా అవకాశాలపై దెబ్బకొట్టాలని కేంద్రం చూస్తుందన్నారు. అందులో భాగంగానే ఆ పథకాన్ని నీరుగారుస్తున్నారన్నారు.

ఎస్‌కె రషీద్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి

నేడు నగరంలో భారీ ర్యాలీ

ఈ నేపథ్యంలో మైనారిటీల స్కాలర్‌షిప్‌లను యథాతథంగా కొనసాగించాలని కోరుతూ ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు మైనారిటీ, విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకుని నగరంలోని గాంధీబొమ్మ వద్ద నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎస్‌కె రషీద్ తెలిపారు. మైనారిటీల స్కాలర్‌షిప్‌లు, ఫేలో షిప్‌లను యథాతథంగా కొనసాగించాలని, రాష్ట్రంలో ఉర్దూ పాఠశాలను కోనసాగించాలని, ఉర్దూ టీచర్ల పోస్టులు భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ఈ ర్యాలీ నిర్వహించున్నట్లు తెలిపారు.

జిల్లా జడ్జికి కలెక్టర్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

నూతన సంవ త్సరాన్ని పురస్కరిం చుకుని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి. యామిని వారి క్యాంపు కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎపిటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ నూతన సంవత్సర డైరీని, కేలండర్‌ను జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం ఆవిష్కరించారు. ఆదివారం నగరంలోని ఎపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.సురేంద్రరెడ్డి, ఎం.పిచ్చిబాబు, రాష్ట్ర సభ్యులు డాక్టర్ జుల్ఫికర్ ఆలీ, ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్‌డి ఆరీఫుల్లా, జిల్లా సభ్యులు సుంకు వెంకటేశ్వర్లు, మురళీకృష్ణా, ఖాదర్‌బాషా, రామసుబ్బారెడ్డి, గురవయ్య, రోశయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, ప్రకాష్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, ఖజారంతుల్లా ఉన్నారు.

ఎన్‌జిఒస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక దర్గామిట్ట సమీపంలోని ఎన్‌జిఒ భవన్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మన్నేపల్లి.పెంచలరావు, నాయుడు వెంకటస్వామిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, కోశాధికారి బండారుపల్లి. వెంకటేశ్వర్లు,కష్ణంరాజు,కిరణ్ కుమార్,యల్. పెంచలయ్య, మహిళా చైర్ పర్సన్ ఛిన్నమ్మ,రాష్ట్ర బధిర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.మస్తానయ్య, టి.గంగాధర్, సహాయ అధ్యక్షులు పి.గిరి, ఉపాధ్యక్షులు వి.మాధవరెడ్డి, సంస్థ కార్యదర్శి వై.వినయ్‌కుమార్, సహాయ కార్యదర్శి ఈ ప్రారంభ కార్యక్రమంలో కె.కిషోర్, కోశాధికారి టి.తిరుమలరావు పాల్గొన్నారు. , మహిళా కార్యదర్శి అర్ శివమాధవి. కార్యవర్గ సభ్యులు ఎ వైష్ణవి, వై శ్రీకాంత్, కె సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి -రాపూరు :నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాపూరు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన 2023 డైరీ,క్యాలెండర్‌ను ఆదివారం ఎంఇఒ జి శ్రీనివాసులు ఆవిష్కరించారు. యు.టి ఎఫ్ రాపూరు అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ప్రదాన కార్యదర్శి ఆర్. సుబ్రహ్మణ్యం యు.టి.ఎఫ్ మండల నాయకులు పి. హరిప్రసాద్ రెడ్డి, కె.కార్తీక్,ఎం. శ్రీని వాసులు, జి.పి.నర్సయ్య, డి.రాజేష్, ఆర్.శ్రీనివాసులు, ఎస్కే. ఫిరోజ్, ఎ.శివసాయి. పాల్గొన్నారు..

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి నివాసం కిటకిటలాడింది. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు, ఎస్‌పి సిహెచ్ విజయ రావు, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ హరిత, ట్రైని కలెక్టర్ విద్యాధరి, డిఆర్ఒ వెంకటనారాయణమ్మ, పలువురు జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు, పూలమాలలు, శాలువాలతో మంత్రిని సత్కరించి, శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ కార్యకర్తలు, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అభిమానులు పోటిపడ్డారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం పురస్కరిం చుకుని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబును వారి క్యాంపు కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాద్, సెబ్ జెడి శ్రీలక్ష్మి, ట్రైనీ కలెక్టర్ జి విద్యాధరి, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, నుడా వైస్ చైర్మన్ టి బాపిరెడ్డి, నెల్లూరు, కావలి ఆర్డిఒలు ఎ మలోల, సీనా నాయక్, పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన 50 బెడ్ షీట్లను అనాధ ఆశ్రమాలకు ఉచితంగా పంపిణీ చేసేందు కోసం సంయుక్త కలెక్టర్, డిఆర్ఒ కలెక్టర్ కు అందజేశారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సంధర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు ,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌ను, కమీషనర్ హరితను, ఎస్‌పి సిహెచ్ విజయరావును ఎన్‌జిఓ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, కార్యదర్శి నాయుడు. వెంకటస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, కోశాధికారి బండారుపల్లి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కష్ణంరాజు, ఏ వీ కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి యల్. పెంచలయ్య, మహిళా చైర్ పర్సన్ యు.చిన్నమ్మ, అరుణ,నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు చిలకా.రామకష్ణారెడ్డి, డేగల.మార్కం డేయులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



మాజీ మంత్రి సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

'సోమిరెడ్డి'కి శుభాకాంక్షలు

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం అల్లీపురంలోని నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శాలువాను కప్పి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల కాలంలో టిడిపి పార్టీలో చేరిన మురళీమోహన్ రాజును పార్టీ అభివద్ధికోసం కషి చేయాలని సోమిరెడ్డి కోరారు బీసీ.సాధికార ముదిరాజ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి.ఎల్.రావు, కోవూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సోమ గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

విద్యతోనే ఉన్నత శిఖరాలు

కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-నెల్లూరు : శ్రద్ధతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ చక్రధర్‌బాబు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు నగరంలోని వాత్సల్య అనాధ శరణాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉద్భోదించారు. అక్కడ నిర్వహిస్తున్న ఉన్నత పాఠశాలను, వంటగదిని, డైనింగ్ హాలును, వసతి గహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్వాహకులు సాంబశివరావు, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. శరణాలయం నిర్వహణ,వసతి ఏర్పాట్లు, విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను కలెక్టర్ కు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మఒడి పథకం మొదట్లో వర్తించనప్పుడు ఆ విషయం ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లి శరణాలయంలోని 64 మంది విద్యార్థులకు మంజూరయ్యేలాగా కషి చేసినందుకు ఈ సందర్భంగా నిర్వాహకులు కలెక్టర్‌కు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆశ్రమానికి బెడ్‌షీట్లు, స్వీట్లు, పండ్లు, నోట్ పుస్తకాలు తదితర స్టేషనరీ వస్తువులు, బూట్లు వంటివి అందజేశారు.

దళిత యువకుడిపై దాడి

చికిత్స పొందుతున్న బాధితుడు

ప్రజాశక్తి-కావలి

పెట్రోల్ బంకులో జీవనోపాధి కోసం పనిచేస్తున్న గోచిపాతల తేజ అనే దళిత యువకుడిపై మహేష్ నాయుడు కులంపేరుతో దూషించి దాడి చేశారు. వివరాల మేరకు.. ట్రాక్టర్‌కు డీజిల్ పట్టించాలని పెట్రోల్ బంకుకు వెళ్లిన సందర్భంలో ఫోన్‌పే స్కానర్ ద్వారా డీజిల్ కొట్టవద్దని, డబ్బులు తీసుకొని ఆయిల్ కొట్టాలని ఓనర్ ఆదేశాలతో తేజ, స్కానర్ ద్వారా కాదు.. డబ్బులు ఇవ్వాలి సార్ అని అడిగినందుకు ట్రాక్టర్ డ్రైవర్ మహేష్ నాయుడుకి ఫోన్ చేశాడు. మహేష్‌నాయుడు అంటే తెలియదా అని అడుగగా... గోచిపాతలు తేజ తనకు తెలియదు సార్ మా ఓనర్ డబ్బులు తీసుకునే ఆయిల్ కొట్టమన్నారని సమాధానం ఇచ్చారు. తానెవరో తెలియదా.. అయితే వస్తున్నా ఉండు తెలుస్తుందని దళిత యువకుడిని విచక్షణారహితంగా కులం పేరుతో దూషిస్తూ ఉద్దేశపూర్వకంగా దాడిచేశారు. శనివారం రాత్రి 9:30 గంటలకు ప్రస్తుతం ఆ యువకుడు కావలిఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉన్నాడు. మహేష్ నాయుడు వైసిపి యూత్ కన్వీనర్ బాడుగులపాడు జెడ్‌పిటిసిగా కొనసాగుతూ దగదర్తి మండలంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేస్తూ, అహంకారంతో దళిత యువకుడిపై దాడిని ఎంఆర్‌పిఎస్ ఖండిస్తూ అతనిని వెంటనే అరెస్ట్ చేసి ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే ఈ మానవ మృగాన్ని అరెస్టు చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : మాటతప్పని ముఖ్యమంత్రి జగనన్న ఆత్మకూరు మున్సిపల్, మండల పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం పండుగల కొనసాగింది. 1వ తేదీ నూతన సంవత్సరం సందర్భంగా వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ సాగారు. వాలంటీర్లతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, గ్రామాల్లో ఆరవీడు, పడకండ్ల సర్పంచ్‌లు మాముడూరు నరసింహులు సూరం ప్రసాద్ రెడ్డి వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు పెరిగిన పించను నగదును అందచేస్తూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాను ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తూ ప్రజల్లో మాటతప్పని ముఖ్యమంత్రిగా నిలుస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తామని వివరించారు. తాను చెప్పిన విధంగా ప్రతి ఏటా పించను నగదును పెంచుకుంటూ పోతు లబ్ధిదారుల్లో ఆనందం కలిగిస్తున్నారని ఈ ఏడాది పెంచిన పించను నగదు రూ.2750 అందజేయడం ఆనందంగా ఉందన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : అంబేద్కర్ ఇండియా మిషన్ ఆత్మకూరు డివిజన్ కన్వీనర్ పట్టెడ మురళి ఆధ్వర్యంలో, ఎఐఎం వ్యవస్థాపకులు పివి సునీల్ కుమార్ డిజిపిగా బాధ్యతలు చేపట్టబోతున్న ఆనందోత్సాహంతో శౌర్య దినోత్సవ సందర్భంగా ఆత్మకూరు జ్యోతినగర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియా మిషన్ డివిజన్ సోదరులు కల్లు సురేష్, యనదయ్యా, పెంచలస్వామి, కొండయ్య, మల్లికార్జున, మహేష్, యువకులు పిల్లలు పెద్దలు పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కన్వీనర్ మురళి మాట్లాడుతూ ఆటలు ఆనందాన్నిస్తాయని సహకార భావాన్ని పెంపొందిస్తాయని ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని అందిస్తాయని తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా సామాజ సేవా కార్యక్రమాలలో బాధ్యతా యుతంగా తమవంతు సహకారాన్ని అందించే విధంగా విద్యను ఆయుధంగా చేసుకొని నీతితో నిబద్ధలతో ఉన్నత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ ప్రభాకరనాయుడుకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : 2023 నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం గుండె మడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ లో ప్రముఖ వైద్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడుని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు. స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ డాక్టర్ ప్రభాకర్‌నాయుడు 86యేళ్ల వయస్సులోనూ అన్నివేళలా వైద్య శాలలో ఉంటూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకే, కాకుండా ఏ సమయంలో అయిన వచ్చిన అనారోగ్యులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు, అందిస్తున్నారని కొనియాడారు. ఇలాగే వారి వైద్య సేవలుప్రజలకు అందించాలని, కోరుకుంటూ హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఎన్.శివకుమార్, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, ఖాదర్‌బాషా, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటి మొఘల్ సలీం బేగ్, రెవెన్యూ ఉప తహశీల్దార్, మొఘల్ శిరాజ్ బేగ్, హ్యాపీ సంస్థ ఘనిషా, విశ్రాంత లెక్చరర్ ప్రసాదరావు, ప్రభాకర్, లోక్ సత్తా మాలకొండారెడ్డి, ఎంపిజె అధ్యక్షులు షేక్ రఫీ అహమ్మద్, ప్రియదర్శిని మహిళామండలి, ఖాదర్‌బీ, ప్రసన్న కుమార్, గౌస్ మొహిద్దీన్, తదితరులున్నారు.

35వసారి లక్ష్మానంద రక్తదానం

ప్రజాశక్తి-కావలి : కావలి డివిజన్‌కి చెందిన లైవ్‌బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు, ప్రముఖ రక్తదాన చైతన్యకర్త, బీద.లక్ష్మానంద నూతన సంవత్సరం 2023 పురస్కరించుకుని తన 35వ స్వచ్ఛంద రక్తదానంను కావలి రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాత మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన యువత ప్రతి ఒక్కరూ కూడా ఏదో ఒక సందర్భాన్ని పురస్కరించుకుని రక్తదానం అనేది సామాజిక బాధ్యతగా, ఆపదలో ఉన్న వ్యక్తికి మానవుని చేసే దైవ సహాయంగా భావిస్తూ రక్తదానంను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా లైవ్‌బ్లడ్ వరల్డ్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు మధుసూర్య, నచ్చికేత్, యశ్వంత్ పాల్గొన్నారు.

3.4 లక్షల మందికి సామాజిక పింఛన్లు

డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 3.4 లక్షల మందికి 16 రకాల సామాజిక పింఛన్లు అందజేస్తుందని డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి తెలియజేశారు. పలు కారణాలతో జిల్లాలో వేల సంఖ్యలో లబ్ధిదారులకు పింఛన్ నిలిపివేస్తున్నట్లు కార్పొరేషన్ అధికారులు నోటీసులు అందజేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులకు పెన్షన్లు నిలిపివేస్తున్నారో డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి మాటల్లో...

ప్రశ్న. జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులకు పింఛన్లు నిలిపివేస్తున్నట్లు జిల్లా యంత్రాంగం నోటీసులు అందజేసింది. నోటీసులు అందుకున్న వారిలో ఎంత మంది ఆధారాలు చూపించి తమ పింఛన్‌ను పునరుద్ధరించుకున్నారు..?

జవాబు. జిల్లాలో 3.4 లక్షల మంది 16 రకాలకు సంబంధించిన సామాజిక పెన్షన్లు అందజేస్తున్నాం. అయితే వివిధ కారణాల నేపథ్యంలో కార్పోరేషన్ అధికారులు 12 వేల మందికి పెన్షన్లు నిలిపివేస్తున్నట్లు డిసెంబరులో నోటీసులు అందించిన మాట వాస్తవమే. అయితే వీరిలో 8 వేల మంది లబ్ధిదారులకు పింఛన్ పునరుద్ధరించడం జరిగింది. వీరందరికీ పెన్షన్ నగదు అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. పింఛన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల పేరుతో పరిమితికి మించి ఇళ్లు ఉండటం, భూములు ఉన్నాయని, వాహనాలు కలిగి ఉన్నారని, నెలకు విద్యుత్తు వినియోగం 300 యూనిట్లకంటే అధికంగా నమోదు కావడం వంటి కారణాలు ప్రభుత్వ రికార్డుల్లో గుర్తించడంతో అధికారులు నోటీలసు అందజేశారు. ప్రభుత్వం నుంచి నోటీసులు తీసుకున్న 12 వేల మందిలో 8 వేల మంది తమ పేరుతో నివాస గృహాలు, భూములు, వాహనాలు లేవని, విద్యుత్తు వినియోగం 300 యూనిట్లకంటే తక్కువగా వినియోగించుకుంటున్నామంటూ తగిన ఆధారాలు అధికారులు అందజేశారు. లబ్ధిదారులు చూపిన ఆదారాలను పరిశీలించిన అధికారులు అర్హులైన వారికి పింఛన్లు పునరుద్ధరించారు.

ప్రశ్న. ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్ తీసుకొనేందుకు అనర్హులుగా ఎంతమందిని అధికారులు నిర్ధారించారు. వీరందరికీ ఎప్పటి నుంచి పెన్షన్ నిలిపివేస్తున్నారు..?

జవాబు. ప్రస్తుతానికి అధికారులు రికార్డులన్ని నిశితంగా పరిశీలించి 2700 మంది పింఛన్లు తీసుకొనేందుకు అనర్హులుగా గుర్తించారు. వీరందరికీ జనవరి నుంచి పింఛన్లు నిలిపివేస్తున్నాం. నోటీసులు అందుకున్న మరి కొంత మంది లబ్ధిదారులకు సంబంధించిన ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులను పరిశీలిస్తున్నాం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేస్తాం. అర్హులైన ప్రతిఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం పింఛన్ అందజేస్తుంది.

ఇంటర్వ్యూ

ప్రశ్న. ప్రభుత్వం కుంటి సాకులు చూపించి అవ్వాతాతలకు పింఛన్ నిలిపివేసిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణల్లో ఎంత నిజం ఉంది.సరికొత్తగా పింఛన్లు మంజూరు ఏమైనా చేశారా..?

జవాబు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పింఛన్ అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందులో భాగంగా పింఛన్ తీసుకొనేందుకు తాము అర్హులమంటూ దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి కొత్తగా 12,332 పెన్షన్లు మంజూరు చేశాం. అర్హులైన వారికి పింఛన్ ప్రభుత్వం నిలిపివేసిందంటూ వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు. వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులకు జనవరి నెల నుంచి అదనంగా మరో రూ.250లు అందజేస్తున్నాం. పెంచిన పెన్షన్‌తో కలిపి ప్రతినెల వృద్ధులకు రూ.2750లు ఒకటవ తేది ఉదయాన్నే ఇంటి వద్దకు తీసుకెళ్లి మరి అందజేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న. నూతన సంవత్సరం డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఏయే కార్యక్రమాలు ప్రారంభిస్తున్నారు..?

జవాబు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పలు కార్యక్రమాలు చేస్తుంది. నూతన సంవత్సరం సరికొత్త కార్యక్రమాలు అమలుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోని స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు పొట్టేలు పిల్లల పంపిణీ, పెరటి కోళ్ల పంపిణీ, పరిశ్రమల స్థాపనకు ఉత్సాహం చూపిస్తున్న సంఘం సభ్యులను ప్రోత్సాహిస్తున్నాం. ఈ ఏడాది ప్రతి పొదుపు మహిళ అదనంగా రూ.10 వేల నుంచి రూ.15 వేలు సంపాదించుకొనేందుకు అనుకూలంగా ప్రతి నియోజకవర్గ పరిధిలో షాపింగ్‌మాల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నలు ప్రారంభించాం.

మంత్రిని కలిసిన ఎంపిపి

ప్రజాశక్తి-అల్లూరు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆదివారం ఎంపిపి కుమారి దర్శిగుంట శశిరేఖ నెల్లూరులోని ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కావలి మాజీ ఎఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బీద రమేష్, దర్శిగుంట వెంకయ్య, తంబి వాసు ఉన్నారు.

పేదలకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రం లోని దళిత వాడలో ఉన్న సాల్వేషన్ ఆర్మీ చర్చిలో ఆదివారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సుమారు 20 మందికి దుస్తులు అందజేశారు. వట్టికాల వెంకట సుబ్బయ్య, వరధానమ్మ జ్ఞాపకార్థం కుమార్తెలు, అల్లుళ్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నెల్లూరుకు చెందిన మేజర్ లూథర్ సామ్యూల్ విచ్చేసి పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. తదుపరి ఆయన తన అమూల్య మైన సందేశాన్ని ఇచ్చి వెళ్లారు. కార్యక్రమంలో కెప్టెన్ ప్రసాద్ బాబు, చైర్మెన్ దగ్గోలు అనిల్ కుమార్, ట్రెజరర్ నెల్లూరు ప్రశాంత్, గంగపట్నం యేసేబు, సుకుమార్ తదితరులున్నారు.

బిగ్‌బాస్ ఆదిరెడ్డికి అభినందనలు

ఆదిరెడ్డిని సన్మానిస్తున్న చిరంజీవి రెడ్డి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజక వర్గంలోని వరికుంట పాడులో పుట్టి కోట్ల మంది ప్రజలు అభిమానించే బిగ్‌బాస్ సీజన్ 6లోకి వెళ్లిన ఆదిరెడ్డిని ఆదివారం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి అభినందించారు. కావలిలోని ఆదిరెడ్డి నివాసంలో కలిసి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ గత కరోనా సమయంలో సోనూసూద్ ఫౌండేషన్‌కు ఐదు నెలల పెన్షన్‌ను తన చెల్లి నాగలక్ష్మి ద్వారా అందజేయించి ప్రపంచవ్యాప్తంగా పేరు పొందారని తెలిపారు. అంతటితో ఆగకుండా మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ల సమక్షంలో సోనూసూద్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన యాక్సిడెంట్ ప్లాంటును నాగలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించడం అంతటితో ఆగకుండా బిగ్‌బాస్ సీజన్ 6లోకి మన ఆదిరెడ్డి వెళ్లి టాప్ 4 కంటెంట్‌గా నిలబడి ఉదయగిరి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొచ్చారని అందుకు ఆదిరెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నా మన్నారు. అనంతరం ఆదిరెడ్డి మాట్లాడుతూ గతంలో తాను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు చిరంజీవిరెడ్డి ఉద్యోగం ఇప్పించి ఎంతగానో ఆదరించారని, ఆయన చేసిన సేవ ఎప్పటికీ మరువలేనని తెలిపారు. కార్యక్రమంలో మెట్టుకూరు నిరంజన్‌రెడ్డి, మాలేపాటి వెంకీ తదితరులున్నారు.

ఫుట్‌బాల్ గ్రౌండ్ అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఫుట్ బాల్ గ్రౌండ్ అభివృద్ధి కోసం ఆదివారం నెల్లూరులోని రైల్వే ఎడిఎన్ అపూర్వ వశిష్టని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విలేకరులతో మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే గ్రౌండ్ అభివృద్ధి పనుల మేరకు రైల్వే ఎడిఎన్ అనుమతి కోరగా సానుకూలంగా స్పందించారని, రైల్వే ఎడిఎన్ స్వయంగా విచ్చేసి బిట్రగుంటలోనే రైల్వే గ్రౌండ్ను పరిశీలించి అభివృద్ధి పనులను సమీక్షించి అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చారన్నారు. ఈ మేరకు బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ బిట్రగుంట రైల్వే స్టేషన్‌కి వెళ్లే రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ఎడిఎన్ అపూర్వ వశిష్ట కోరారు. బిట్రగుంట అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణాచార్యులు, ఎకె సుందర్ రాజ్, విజయ శేఖర్, ఈ.రామయ్య, జనార్ధన్ రెడ్డి, చప్పిడి రవి, స్టేషన్ సూపర్డెంట్ లక్ష్మీచంద్ మీన, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు ఎకె భాగ్యరాజ్, అహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడు గ్రామానికి చెందిన రాజకీయ యువనేత దువ్వూరు కళ్యాణ్‌కుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మండలంలోని పలువురు నాయకులు, ఆయన అభిమానులు ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు పూలమాలలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మైపాడు సర్పంచ్ సంగం వెంకయ్య, శివాలయం చైర్మన్ కనుపూరు సురేంద్ర, సిపిఎం లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, లేట్ నరేష్, సంగం విజయ్ కుమార్, చీమకుర్తి శ్రీనివాసులు, పలువురు ఎంపిటిసిలు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతువాణి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతువాణి మాసపత్రిక చందాదారుల డైరీ, క్యాలెండర్‌లను ఆదివారం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి.వెంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ రైతులే మన సమాజానికి వెన్నెముక మనం తినే ఆహారాన్ని అందజేసేవారి ఫలితంగా దేశంలోని మొత్తం జనాభా రైతుల పైన ఆధారపడి ఉందన్నారు. అది చిన్న దేశమైనా, అతి పెద్ద దేశమైనా వాటి వల్ల భూగోళంపై జీవిస్తున్నామని, రైతులు ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తులు అని తెలిపారు. రైతులకు చాలా ప్రాముఖ్యత ఉన్నప్పటికీ వారికి సరైన జీవితం లేదని, సమాజం లో రైతులకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. రైతు సౌభాగ్యమే తమ ధ్యేయమం టూ ప్రభుత్వాలు జోలపాటలతో రైతుల్ని మభ్యపెడుతున్నాయని విమర్శించారు. అలుపెరు గని శ్రామికుల్లా రైతులు బతుకుపోరు చేస్తూ జాతికి ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారికి బిచ్చగాళ్లగా చేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతుల సంఘటనై ఉద్యమించాలని రైతులను కోరారు. కౌలు రైతు సంఘ ఉపాధ్యక్షులు లక్ష్మీపతి ఆత్మకూరు తాలూకాలో రైతాంగ పోరాటాల గురించి పూర్వకాలంలో పుచ్చలపల్లి సుందరయ్య, గంగా చిన్న కొండయ్య, మోటపోతుల శంకరయ్య తదితర రైతు నాయకులు ఆత్మకూరు రైతాంగానికి మార్గ దర్శకత్వం నిర్వహించి రైతాంగ పోరాటాలను జరిపారన్నారు. ప్రస్తుతం ఆ రోజుల కన్నా ఘోరమైన పరిస్థితులు దేశంలో అలముకొన్నా యని, రైతాంగం కదిలి దేశాన్ని రక్షించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణమోహన్, కృష్ణప్రసాద్, మాజీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చేవూరు రామకృష్ణారెడ్డి, చెర్లో సుబ్బరామిరెడ్డి, అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతు సంఘం నాయకులు కృష్ణప్రసాద్‌ను పలువురు సన్మానించారు.

పోలేరమ్మ ఉత్సవానికి ఆలయం ముస్తాబు

- వైభవంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-అల్లూరు

ఉత్సవానికి అందంగా ముస్తాబైన పోలేరమ్మ ఆలయం

అల్లూరు ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పోలేరమ్మ ఉత్సవం ఊరు పెద్దల సహకారంతో 3వ తేదీ మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆలయాన్ని భక్తులు ముస్తాబు చేశారు. అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి నేతృత్వంలో గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మ అమ్మవార్లకు భక్తులు కోలాహలంగా ప్రతి యేటా ఉత్సవాన్ని నిర్వహిస్తూ ఉంటారు. కాగా ఒకేసారి ముగ్గురు దేవతామూర్తులను ఊరేగించి ఒకరికి ఒకరు ఎదురుపడకుండా పురవీధులలో మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించి అమ్మవార్లను కొలువు తీరిన ఆలయాలకు పంపుతారు. కొత్త ఏడాదిలో ముచ్చటగా ముగ్గురు అమ్మవార్లు ఊరేగింపుగా తమ వాకిళ్ల ముందుకు చేరుకోగానే మహిళలు అందంగా రంగవల్లులు వేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఉదయాన్నే సాంప్రదాయబద్ధంగా మాతమ్మకు పూజలు, అమ్మవారికి అభిషేకం, కుమ్మరి సాంప్రదాయం మేరకు అఖండ ప్రతిష్ట, గంగమ్మకు వెండి చీరతో అలంకారం అలాగే తూర్పు వీధి మహాలక్ష్మమ్మ గుడి వద్ద నుండి కాటంరెడ్డి శివప్రియ ఆధ్వర్యంలో సాంప్రదాయ దుస్తులతో మహిళలు అక్కడకు చేరుకొని 1001 కుండలతో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన సద్దిని ఊరేగింపుగా తీసుకువెళ్లి సద్ది నివేదన కార్యక్రమం చేపడతారు. పోతరాజుకు ప్రత్యేక పూజలు, అమ్మవారి గుడి వద్ద పొంగళ్లను నిర్వహిస్తారు. బైనాడి వారిచే కథా కాలక్షేపం, చలిపిండి పానకాలు, రత్నాలంకారం భక్తులకు అమ్మవారు బంగారు చీరలో ప్రత్యేక దర్శనమిస్తారు. గంగమ్మకు ముత్యాల చీర, నాదస్వర కచ్చేరి, గ్రామదేవతులకు పూజలు-అనుజ్ఞ, తెనాలి వారితో నవదుర్గలు డప్పులు, కులుకు భజనలు, తప్పెట్లు, తీన్మార్ బ్యాండ్లు, కేరళ వాయిద్యాలు, మిరుమిట్లు విద్యుత్ దీపాలతో భారీ ఏర్పాట్లు నిర్వహిస్తారు. యువతను అలరించేందుకు ప్రముఖ హీరోయిన్ హెబ్బా పటేల్, రైజింగ్ రాజు టీం, పల్సర్ బైక్ రమణ, మానస టీవీ యాంకర్, పాడుతా తీయగా సింగర్స్ విచ్చేసి యువతను అలరించి వెళ్తారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ ఏర్పాటు చేస్తారు. ఇతర దేశాలలు పలు ప్రాంతాలలో స్థిరపడ్డ అనేకమంది విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. ఇదిలా ఉండగా గంగమ్మ, కలగోళమ్మ, పోలేరమ్మ ఆలయాల నుండి శోభాయమానంగా విద్యుత్ దీపాలతో భారీ కటౌట్లు, ఊరంతా విద్యుత్ దీపాలు వెలిగించడంతో పండుగ వాతావరణం నెలకొంది.



వైసిపి నేతలతో హోరెత్తిన ఉదయగిరి

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గెలుపుపై వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చేసిన నినాదాలతో ఉదయగిరి హోరెత్తింది. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఎనిమిది మండలాల వైసిపి నాయకులు ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ప్రచార కార్యదర్శి శాంతికుమారికి పూల బొక్కేమ్లు శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా స్థానిక వైసిపి నాయకులు డీజే సౌండ్‌తో బాణసంచారాల నడుమ వైసిపి క్యాంప్ కార్యాలయం వరకు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలతో వెళ్లారు. కార్యదర్శి శాంతికుమారి కార్యకర్తల సమన్వయంతో కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉదయగిరి 5వ సారి ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అని నినాదాలు హోరెత్తించి ప్రజలను ఆకర్షితులను చేశారు. అనంతరం సచివాలయం బిట్-1లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెంచిన నూతన పెన్షన్‌ను లబ్ధిదారులకు ఎంఎల్‌ఎ ప్రచార కార్యదర్శి చేతుల మీదుగా అందజేశారు. అలాగే తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జరుగు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని చర్చి నూతన క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, సర్పంచులు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, ఖిల్జీ సలీం, జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని, నాయకులు కృష్ణారెడ్డి, ఉప్పుటూరి శ్రీనివాసులు, రోజా స్టూడియో పెంచలయ్య, ఎనిమిది మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బొమ్మిరెడ్డి నివాసంలో న్యూఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : నూతన సంవత్సరం 2023 సందర్భంగా ఆత్మకూరులోని బిఎస్ఆర్ స్వగృహంలో ఆదివారం మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకలలో బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి భారీ కేకును కట్ చేయించి ఆయనకు పూల బొకేలతో నూతన సంవత్సర 2023 శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు బొమ్మిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు పట్టణం బైపాస్ రోడ్డులో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులతో 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో భారీ కేకును ఏర్పాటు చేసి విద్యార్థుల చేతనే కేక్ కట్ చేసి విద్యార్థులకు కేక్ స్వీట్లు పంచి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెండవ వార్డు కౌన్సిలర్ శివకోటారెడ్డి, 9వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి చిన్నపరెడ్డి హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్ విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున శివ, రాకేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మీ విద్య భవిష్యత్తు సంతోషంగా కొనసాగాలనే ఉద్దేశంగా మీ ముందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో తొలి రోజు ఆనందమయంగా ఉండేందుకు తాను మీ వద్దకు వచ్చానని ఎంతో స్ఫూర్తిదాయకంగా చదువులు కొనసాగించి మంచి మార్కులతో పాస్‌కావాలని సూచించారు. హాస్టల్‌లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలంటూ విద్యార్థులకు సూచించారు. వార్డు కౌన్సిలర్లు తమ మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకోవడంతో హాస్టల్ విద్యార్థులు ఎంతో సంతోషంగా కేరింతలు కొట్టారు.

న్యూ ఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆత్మకూరులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీసులు, అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించడంతో యువత పెద్దగా బయట తిరగకుండానే ఇంటి పట్టునే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఈ సంవత్సరం అంతా ఆనందంగా సాగాలని కోరుకున్నారు. పలు కూడళ్లలో యువత కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు చిరుద్యోగులు తమ ఉన్నతాధికారులకు పూలబొకేలు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

మేకపాటి నివాసంలో సందడి...

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో సందడి వాతావరణం నెలకొంది. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలుపుతూ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబుతో పాటు పలు శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, ఎంపిడిఒ మధుసూధన్, ఎసి వెంకటేశ్వర్లు, పట్టణ బూత్ కమిటీ మేనేజర్ సయ్యద్ జమీర్ బాషా, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, బాలఅంకయ్య, సుబ్బయ్య, జమ్రు, జయపాల్ రెడ్డి, సుబ్బయ్య, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, మర్రిపాడు మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, సంగం మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, నాయకులు కంటాబత్తిన రఘునాధరెడ్డి, గుండాల బాలచంద్రారెడ్డి, అనంతసాగరం మండల నాయకులు అక్కలరెడ్డి అంకిరెడ్డి, నారాయణరెడ్డి, పాలపాటి నాగార్జునరెడ్డి, నాగిరెడ్డి, రవికుమార్‌రెడ్డి, చేజర్ల మండల నాయకులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరరాఘవరెడ్డి, సిరాజుద్దీన్, మురళీకృష్ణయాదవ్‌లతో పాటు వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంఎల్‌ఎ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అంబరాన్నంటిన న్యూఇయర్ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల వ్యాప్తంగా నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. విద్యుత్ వెలుగులు, బాణసంచా మోతలు యువత కేరింతలు నడుమ, నూతన సంవత్సరం ప్రారంభ మైంది. గత ఏడాది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కొత్త ఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కేకులు కోస్తూ వేడుకలు చేసుకున్నారు. పలు ఆలయాలు, చర్చిలు భక్తులతో కళకళలాడాయి. ఉన్నతాధికారులను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరాధారణ కోల్పోయిన పిల్లలకు విద్య, వైద్యం సంరక్షణ విభాగం ద్వారా సంరక్షిస్తున్న పిల్లల మధ్యలో నూతన సంవత్సర వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు ఎం.అజిత్‌బాబు సంపూర్ణమ్మ దంపతులు, ఉపాధ్యక్షుడు గంధం ప్రసన్నాంజనేయులు, జెడి ఫౌండేషన్ ఫౌండర్ మాకినేని.అరుణ, అర్ వి డి ఎస్.వెంకటేశ్వర్లు, ఉమ, బాలక్రిష్ణ ట్యూషన్ టీచర్ జాన్ని, లిఖిత, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలను పేదపిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లలకు కేకు, స్వీట్స్, తీసుకొచ్చిన ఎం.అజిత్ బాబుకి, మాకినేని అరుణకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు, పెద్దలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలందరికీ పాకెట్ మనీ అందజేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి-కొడవలూరు : నూతన సంవత్సరం సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావుకు మండలంలోని అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. నార్తురాజుపాలెంలోని విసిఆర్ అతిథి గృహంలో చలపతిరావుకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఉదయం 6 గంటల నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు బారులు తీరారు. పుష్పగుచ్ఛాలిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చలపతిరావుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తహశీల్దారు రమాదేవి, ఎంపిడిఒ పి.సుబ్రమణ్యం, ఎంపిపి జి.జ్యోతి, సర్పంచ్ బి.సుప్రియ, ఎస్ఐ సుబ్బారావు, ఎఇలు రమేష్. పి.సురేష్ కుమార్, వైసిపి నాయకులు నల్లావుల శ్రీనివాసులు, ఐ.సునీల్‌రెడ్డి, ఆర్.రాజేష్‌రెడ్డి, డి.శివకుమార్, కె.శ్రీనివాసులురెడ్డి, పి.మధుసూధన్ రెడ్డి, మాణిక్య రావు. సిహెచ్.మనోహర్, వి.వెంకటేశ్వర్లు, కె.మోహన్ రావు, ఇవి.నారపరెడ్డి, జి.జనార్ధన్‌రెడ్డి, ఎమ్‌డి.కరిముల్లా. ఎస్‌కె.రఫీ. అహరోన్‌లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : జెడ్‌పిటిసి మేదరమెట్ల శివలీల, వైస్‌ఎంపిపి పాలవల్లి మాలకొండా రెడ్డి పలువురిని కలిసి శాలు వాలుతో సన్మానించి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఉదయగిరి ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి, కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, డిఎస్‌పి వెంకటరమణకు, ఉదయగిరి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంఎల్‌ఎ నివాసంలో న్యూఇయర్ వేడుకలు

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఉదయగిరిలోని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నివాసంలో నిర్వహించారు. మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పెద్ద సంఖ్యలో ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో పూలబొకేలతో గజమాలతో సత్కరించారు. భారీ కేకులు తీసుకొచ్చి ఎంఎల్‌ఎ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి శాంతి కుమారిల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.